## కథ

# హిమబిందు

గిడుగు రాజేశ్వరరావు

కొత్తప్రదేశం. ఎదురుగా సముద్రం. నేపథ్య సంగీతంలా ఆ దృశ్యానికి కెరటాలహెూరు. పార్క్‌వ్యూ అతిథి గృహంలోంచి బయట కాలుమోపిన కోదండరామయ్య – పసిపాపలా పరవశించిపోయాడు. సుమారుగా ఒక దశాబ్దం అయింది – సముద్రాన్ని చూసి. డూప్లే విగ్రహాన్ని చూస్తూ తీరం వెంబడి నడక సాగించాడు. ఫ్రెంచి వాస్తుశిల్ప సంప్రదాయం ప్రతిఫలిస్తూ బూడిదరంగూ తెలుపూ వెల్లవేసిన భవనాల్ని ఎడమవైపున చూసుకుంటూపోయి సూర్యోదయశోభను ఆస్వాదించడానికి ఒడ్డున ఒక రాతిమీద చతికిలపడ్డాడు. పరుగుపందెంలో పాల్గొన్న గుర్రాల్లాగ ఒకదానితో నొకటి పోటీపడుతూ తీరంతాకి శిథిలమౌతున్న కెరటాలను చూస్తున్న కోదండానికి ఇక బాహ్యస్పృహ లేదు. ఏవేవో ఆలోచనలు.

"ఎన్న స్వామీ! ఎంగెరిందు వరింగళ్ – పుదుసాపొక్కరేన్" అన్న పులకరింపు చెవిని సోకి వెనుతిరిగాడు. తనకంటే సుమారు పదేళ్లు తక్కువ వయస్కుడు నిశితంగా కళ్లలోకి చూసి అడుగుతూ వుంటే తమిళం రాక, అలవాటుగా నాలుక మీదకు వచ్చిన హిందీ పాండిచేరిలో నడవదేమో అన్న సందేహంతో అప్రయత్నంగా 'కోదండరామయ్య–ఢిల్లీ' అన్నాడు.

"అడ్డడ్డే – తెలుంగు పేరు మాదిరి ఉన్నది సామీ! నానుదా తెలుంగే. కంజీవరంలో మా ముత్తాతలనాడు నుంచీ ఉన్న కుటుంబం మనది. వరదరాజు నా పేరు. ఇప్పొ కూడ వీటిలో తెలుంగే నడుచును. వెలీల తమిళం ఎన్‌వయ్యన్ జిప్‌మెర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్. నాల్ సమస్రాలు అయిపోయింది ఇక్కడకు వచ్చి. రోజుదా నేను మనక్కుల్ వినాయగర్‌కి మొక్కి ఇక్కడ వచ్చిపోతుంటును. కొత్తమొగం కదా – అడగాలని అనిపించినాది. మీరేమో ఆ సముద్రంతో ఏదో రగస్యం చెప్తుంటిరి."

అతని చమత్కారానికి కోదండం పక్కున నవ్వాడు. "చూడండి, నీటిలోంచే కెరటం పుడుతుంది. తాను వేరైనట్టు ఒక అస్తిత్వంతో పెరిగి పెద్దదై మిడిసిపడుతుంది. ఉరుకుతూ ఒడ్డునుతాకి శిథిలమైపోతుంది. నీటిలో కలుస్తుంది. ఆ నీటిలోంచి మరొక కెరటం.... సముద్రుడు అద్వైతం బోధిస్తున్నాడా అని అటు చూస్తున్నాను."

"బాగుంది. కాలీలె పెద్ద వేదాంతిని కలిస్తిని. చెన్నై కాలేజీలో పనిచేసి పించను తీసుకుంటాను. నాభార్య పోయినాక నా కోడలు కొడుకుతో ఉంటున్నాను."

"మనం ఇలా బ్రతుకును పట్టుకు వ్రేలాడుతూవుంటే – పిల్లల్ని కనిపెంచి అలసిపోయిన భార్యలు ఎంతకాలం తోడునీడగా ఉంటారు. నేనూ ఒంటరినే" చిన్నగా నవ్వాడు కోదండం.

"అప్పొ... ఇంత దూరము ఒంటరిగా వస్తిరా?"

"లేదు. జిప్‌మెర్‌లో యోగవిద్య – జీవశాస్త్రం అన్న సెమినార్‌లో నా కోడలు మాట్లాడాలని ఆహ్వానం వచ్చింది. ఆమెకు తోడుగా నేను సముద్రము చూడవచ్చునీ, అరవిందుడి తత్త్వం కొంత తెలుసుకోవచ్చునీ వచ్చాను. మీరు ఇలా రోజు వస్తారా? మనక్కుల్ వినాయగర్ కోవెల ప్రత్యేకత ఏమిటి?"

"ఇక్కడ అందరికీ నిండా భక్తి ఉన్న దేముడు. పండుగ దినమైనా, శుక్రవారం అయినా ఇక కాలువెక్కముడియాదు. నా మాటలో తమిళం అలవాటుగా కలుస్తుంది. అయితే మన ఇంట అందరికన్న నేనుదా శుద్ధంగా తెలుంగుమాట చెప్తుదును. చెన్నపట్నంల తెలుంగు ప్రొఫెసర్ వీట్ల బాడుగకి ఉంటిమి. అది సరిదా. పరాసులు ఇక్కడకు రాకుండనే మనక్కుల్ వినాయగర్ ఉన్నాడంట. జెస్సులైట్లు; మిషనరీలు ఎంత చేసినా ఆందవనై అక్కడనుండి కదలలేదు. అరవిందాశ్రమానికి భూమిని కొన్న మదర్ కూడా కదపాలని ఆలోచన చేసినదట. ఆమెకు రాత్రి నిద్రలో కనిపించి నన్ను కదపకు. నీకుదా నిండా మంచి చేస్తును అని మాట ఇచ్చినదంట. అదుకుదా ఆశ్రమం చుట్టూ నిలిచిపోయిన ఒకేఒక కోవిల వినాయగర్‌ది. నాకైతే అరవిందుని ఫిలాసఫీ ఏమో అర్థం కాలేదు."

అలా ఆనాటి సూర్యోదయం తర్వాత ఇద్దరూ విడిపోయారు. కోడలు జిప్‌మెర్‌లో సెమినార్‌కి వెళ్లినాక కోదండరామయ్య అరవిందాశ్రమం పరిసరాల్లో వింతవింతగా ఫ్రెంచి పేర్లతో ఉన్న వీధులు చూస్తూ ఒక పుస్తకాల దుకాణంలోకి వెళ్లాడు. అరవిందుడి జీవితం, సావిత్రికావ్యం కొనుక్కొని తెచ్చుకొన్నాడు. ఇక కోడలు హేమలత సాయంత్రం నాలుగు గంటలకు వచ్చేదాకా పుస్తకాలలో తల దూర్చేశాడు.

* * * * * * * * *

మరునాడు వేకువనే వృద్ధులిద్దరూ సముద్రపుఒడ్డున కలుసుకొన్నారు.

"ఇన్నికిదా సెమినార్ సాయంకాలం దాకా నడుస్తుందంట. నా కుమారుడు సెమినార్ నడిపే కమిటీలో ఉన్నాడు. ఒంటరిగా మీరేమి చేస్తురు. అరోవిల్ పక్కంకు తీసుకుపోదును రండి. అందులో నాకు తెలిసిన దొరైసామి మార్బుల్ పాలిషింగ్ చేస్తుడు. మనం పోదుమంటే కష్టం ఉండదు. అరవిందాశ్రమం నడిపిన మదర్ ఆలోచించిన అంతర్జాతీయ గ్రామం అది." కోదండం సరేనని తల ఊచాడు.

విశాలమైన కొన్ని ఎకరాల ప్రదేశంలో చెదురుమదురుగా చిన్నిచిన్ని నివాసాలు, కట్టడాలు చెట్లనీడలో కనుపించాయి. దేశవిదేశాల ప్రజలు

కలగలుపుగా సంచరిస్తున్నారు. బంగారు వర్తులాకారపు పలకలతో ఒక బురుజు - ఎండలో మెరిసిపడుతూ దూరం నుంచే అందరినీ ఆకర్షిస్తోంది. దాని చుట్టూ రాబోయే సరస్సు కోసం తవ్వకాలు జరుపుతున్నారు. ఆ బురుజు (గ్లోబ్)లో చలువరాతి సోపానాలతో చుట్టిన మార్గంలో మెడిటేషన్ హాలులోకి వెళ్తూ వుంటే ఎండవేడిని మరిపించేలాంటి చల్లదనం, నిశ్శబ్దం కోదండాన్ని ఆశ్చర్యపరచింది. లోపలి నిర్మాణమంతా సున్నితంగా నునుపుచేసిన పాలరాతి పలకలతో పరిశుభ్రంగా ఉంది. ఇరవైనిముషాలు ఇద్దరూ మౌనముద్ర వహించి వర్తులాకారపు హాలులో కూర్చుని బయటకు వచ్చారు. గ్లోబల్ విలేజిలోని వింతలు చూపడానికి ఆ గ్రామంలో సిటిజన్‌గా నమోదై పనిచేస్తున్న దొరైసామి వెంటనే ఉన్నాడు. కోదండం మౌనముద్రలోంచి తేరుకొని నెమ్మదిగా చిన్న సందేహం ప్రకటించాడు.

"నేనూ నాదీ అన్న స్పృహ కొన్ని క్షణాలైనా మరచి మనసును విశ్వంలోని చైతన్యంతో అనుసంధించి తేలికపడడమే ధ్యానలక్ష్యం కదా! దానికోసం కోట్ల విలువచేసే ఘనం ఖర్చుపెట్టి ఇంత ఆడంబరం కల్పించాలా? చెట్లనీడలో కూర్చొని మన పూర్వీకులు నిరాడంబరంగా సాధన చెయ్యలేదా?"

"మీరన్నది నిజమే సామీ! దేశాలమధ్యన భేదాలు చెరిపి విదేశీయుల్ని ధ్యానంలోకి, యోగంలోకి ఇలా చేసి ఏదో ఆకర్షణతో నడిపించాలనుకున్నదో ఏమో మదర్.... పదండి ఈ పక్కంలో రిజిస్టర్ అయిన సిటిజన్లు తయారుచేసిన వస్తువులు దుకాణాల్లో చూద్దాం" అని వరదరాజు తీసుకొని వెళ్లాడు. దొరైసామి ఉండి చూపిస్తున్నాడు.

దుకాణాలలో అత్తరులు, ఊదివత్తులు, కాగితాలు, రంగురంగుల బొమ్మలు, పూసలతో అలంకారాలు చూసిన తర్వాత సౌరశక్తితో నడుస్తున్న పెద్ద వంటయిల్లు, చూస్తూ భోజనాల హాలులోకి అడుగుపెట్టారు. వివిధ దేశాలవారు భోజనంచేసి అన్నం తిన్న తర్వాత ఎవరుతిన్న కంచాలు వారే శుభ్రపరిచే శాలలోకి చేరుస్తున్నారు. ఉడికించిన ఆకుకూరలు, కాయగూరలు, పండ్లరసాలు రుచిచూస్తూ భోజనం ముగించిన కోదండం వాటి విలువ ఎలా చెల్లించాలని జేబులో చెయ్యిపెట్టి పర్సు తియ్యబోయాడు.

"ఇక్కడ మనం ఇచ్చే దుడ్డు చెల్లదుసామీ! మనం ఈ దొరైసామికి గెస్టులం. దొరైసామి ఇక్కడ చేసే పనికి సంపాదించిన నెలసరి విలువలోంచి ఈ భోజనం విలువ తగ్గించేస్తారు. ఈ గ్రామంలో ఎక్కువ తక్కువ అనీ, ఈదేశం ఆదేశం అనీ ఆలోచన రాకూడదని మదర్ ఆశ."

చెట్టునీడలో కూర్చొని భుక్తాయాసం తీర్చుకొంటూ వరదరాజు వివరిస్తూవుంటే కోదండం తర్వాత కార్యక్రమం ఏమిటని అడిగాడు.

"మనకు దూప్లేబీచ్‌లో నీళ్లలోకి దిగి నడిచే సులభంలేదు. ఒడ్డున కూచునే చూస్తుము కదా! అన్నీ రాళ్లే. చున్నంబార్ నదిలో మోటర్‌బోట్‌లో పోయినామా అక్కడ బీచ్ నిండా విశాలంగా ఉండును. భయం లేకుండా కాలు తడుపుకొంటూ ఎంత దూరమైనా నడుచుకోవచ్చు." వరదరాజు మాట పూర్తికానియ్యకుండానే - అయితే పదండి అని చిన్న పిల్లవాడిలా కోదండం ఉరకలేశాడు. అంతపెద్ద వయసులో చూపిన ఆ ఉత్సాహానికి ఆశ్చర్యపోయిన వరదరాజు దొరైసామికి వీడ్కోలుచెప్పి చున్నంబార్ వాటర్ పార్క్ దగ్గరకు తీసుకొనిపోయాడు.

ఎత్తుపల్లాలు లేకుండా సమతలంగా విస్తరించివున్న సముద్రతీరం చేరుకోగానే, కాలిజోళ్లు ఒక పడవ ప్రక్కన గుర్తుగా విడిచిపెట్టి, తడిమట్టిలో అరికాళ్లు తడుపుకొంటూ, రంగురంగుల గుల్లలు, గవ్వలు ఏరుకొంటూ ఆ వృద్ధులు ఇద్దరూ మరోమారు బాల్యానందాన్ని చవిచూశారు. ఒక అరగంట మనసుతీరా సముద్రపు నీటిలో తడిసిన తర్వాత వాళ్ళని అక్కడికి తెచ్చిన మోటర్‌బోట్ తిరిగివెళ్లడానికి కొంత వ్యవధి ఉందని తెలుసుకొని, ఒడ్డున ఇసుకలో కూర్చొని ముచ్చటలు చెప్పుకోసాగారు.

"బ్రిటీష్‌వాడికి దడపుట్టించిన వాడు విప్లవం విడిసిపెట్టేసి యోగమని సాధన అనీ ఈ ప్రాంతానికి రావడం - నాకు సులభంగా అర్థమవదు. ఆయన మాటలు, తత్త్వం కూడా అంతే. సుప్రామెంటల్. ఓవర్‌మైండ్... నాకు బోధపడదు." వరదరాజు మాటలు కోదండాన్ని కుదిపి విడిచిపెట్టాయి. ఒక్కక్షణం మౌనంగా ఉండిపోయి పెదవి కదిపాడు.

"సీమకు వెళ్లివచ్చిన మన నాయకుల జీవితచరిత్రలు ఎన్నో చదివాను కానీ అరవిందుడి చరిత్ర అపురూపం, అసామాన్యం. అతనిలో ఒక సత్యశోధకుడు నిత్యం మేల్కొని ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంకొకరి మెప్పుకోసమో కీర్తిపట్ల ఆశ అపకీర్తిపట్ల భయంతోనో తన గమనం, ఆలోచనా మార్చుకొనే రకంకాదు.

"ఎట్లసామీ మీకు కనిపించింది?"

"అతని తండ్రికి సీమదొరలన్నా సీమచదువులన్నా తగని మోజు. కొడుకుని ఐదేళ్ల ప్రాయంలో కాన్వెంట్‌లో చేర్చి ఏడేళ్లకే ఇంగ్లండు పంపించాడు. అలా అరవిందుడి బాల్యం తొలియౌవ్వనం విదేశంలో గడిపి సుమారు పద్నాలుగేళ్లకి స్వదేశం వచ్చాడు. ఇంకొకడైతే సుఖలాలసుడిగా పడమటి నాగరికతకు విలాసాలకూ అలవాటుపడి ఆడంబరంగా అధికారదర్పంతో వచ్చేవాడు. ఇతనేమో తను చదవవలసిన గ్రీకు, లాటిన్, ఇంగ్లీషు భాషలే కాక ఫ్రెంచి, జర్మన్, ఇటాలియన్ వంటి ఇతర భాషలు నేర్చుకొని పడమటి సారస్వతాన్నీ పాశ్చాత్య తాత్త్వికుల ఆలోచనల్నీ క్షుణ్ణంగా చదివి మరీ వచ్చాడు. ఐ.సీ.యస్ పరీక్ష అందుకోబోతున్న సమయంలోకూడా ఆసక్తి ఏమాత్రం చూపించలేదు. దాన్ని పూర్తి చెయ్యలేదు.

నాకు ఎక్కువ ఆశ్చర్యం కలిగించినదేమిటంటే అలా చిన్నతనం నుండీ భారతీయ సంస్కృతికీ సనాతన ధర్మానికీ దూరమై పెరిగినా స్వదేశం వస్తూనే సంస్కృతం, బెంగాలీ విద్యార్థిలాగ శ్రద్ధగా నేర్చుకొని వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, కాళిదాసు భవభూతి రచనలు ఎంతో అభిరుచితో చదివి స్వీయ సంస్కృతిపట్ల ఆసక్తి పెంచుకొన్నాడు. కంటికి ఆకర్షణీయంగా కనుపించే భౌతిక నాగరికతను పక్కకునెట్టి సనాతన ధర్మానికే తలవంచాడు. వలసపాలకుల అహంకారం వలన కలుగుతున్న హాని అతని జాతీయభావనకూ విప్లవశంఖానికి కారణమై ఉంటుంది. కానీ..."

వాక్ప్రవాహానికి వరదరాజు అడ్డువచ్చాడు.

"తిలక్ వంటి మహానాయకులతో చేతులు కలిపినవాడు యోగం, ధ్యానం అంటూ దారిమళ్లి ఇక ఎందరు పిలిచినా రాజకీయాలలోకి పోలేదు. అదే నాకు అర్థం కాదుసామీ! వరదరాజు మాటల్లో అసంతృప్తి ఉంది. కోదండం అర్థం చేసుకొని వివరించాడు.

"ఆ మార్పుకి స్పష్టమైన కారణాలు అతని నోటనే అప్పుడప్పుడు తన అభిమానులకూ సహాయకులకూ వినిపించేదు. భూమ్మీద ఒక గీత గీసుకొని ఆ గీతకు అవతలవున్నవారు పరాయివారు అన్న సంకుచితమైన లౌకికదృష్టిని

దాటి ఒక మెట్టు పైకి వెళ్లేక ఇక వెనుకాడలేదు. అతను అరెస్టయి ఖైదీగా జైలులో ఉండగా దొంగలు, హంతకులు, మోసగాళ్లు అని నేరారోపణతో బంధించిన వారిలో దైవాన్ని చూడగలగడం, సర్వమానవాళి, జీవరాశిలో ఏకత్వాన్ని దర్శించడంతో రాజకీయాలు వాటి కొలతలు మారిపోయాయి. మీలాగే రాజకీయ వైముఖ్యానికి అసంతృప్తి ప్రకటించిన ఒక అభిమానితో 'విప్లవమార్గానికి నా ఆమోదం ఇవ్వను. నీకు ఇష్టమైతే వెళ్లు' అని స్పష్టంగా చెప్పనే చెప్పాడు. పర్వతం అడుగున నిల్చున్నవాడు చూస్తున్న భవనాలు, చెట్లు గుట్టలు మూడు కొలతలతో కనిపిస్తాయి. పర్వతం మీదకుపోయి క్రిందకు చూస్తున్న కొద్దీ అవి రెండు కొలతలతో చిత్రపటంలా మారి ఎత్తుకి వెళ్లినకొద్దీ దృశ్యం చిత్రంగా మారిపోతుంది. అది అర్థం చేసుకొని ఆస్వాదించడానికి మనమూ ఆ ఎత్తుకి ఎదగాలి కదా!

వరదరాజు శ్రద్ధగానే వింటున్నాడు. అరవిందుడి తాత్త్వికదృష్టి కొంతకొంత అర్థమై ఓపికతో చెప్తున్న కోదండరామయ్యపట్ల కూడా గౌరవభావం ఏర్పడింది.

"మరి అరవిందుడి తాత్త్విక చింతన కూడా ప్రత్యేకంగానూ, క్లిష్టంగానూ కనిపిస్తుంది. సుప్రామెంటల్, ఓవర్‌మైండ్ అంటూ తికమక పెడతాడు...." ఒక విద్యార్థిలాగ అమాయకంగా అడిగాడు.

"విదేశంలో పద్నాలుగేళ్లు గడిపి ఏ ప్రేమకలాపాల్లోనో, విలాస జీవనశైలిలోనో చిక్కుకోకుండా తిరిగివచ్చిన అరవిందుడిలో ఏ కోశాన్నా అధికారంపట్ల వెంపరలాట, ధనదాహం, కీర్తికాంక్ష కనపడకపోగా అంతర్లీనంగా తనలో ఉన్న ఆత్మనిర్దేశంతోనే ఏ మొహమాటం లేకుండా నడచుకొన్నాడు. అతను చెప్పిన తత్త్వం మనకు అర్థంకాకపోయినా సులభంగా తోసిపెట్టలేం కదా! అతన్ని ఆకర్షించి వశం చేసుకొన్నది అద్వైత సిద్ధాంతమే అయినా, శంకరుడు చెప్పినట్లు జగత్తు మిథ్య, మాయ, అశాశ్వతం అనలేదు. ఎందుకంటే ఆ మాటలు అర్థంచేసుకోలేని యువత నిరాశావాదులుగా మారుతారనుకొని ఉంటాడు. చరాచర సృష్టి అంతా ఈశావాస్యం, దైవ ప్రేరితమే అయినప్పుడు దృశ్యమాన జగత్తును తృణీకరించకుండా నిరపేక్షంగా స్వీకరించి మనిషి తన పాత్రను నిర్వహించి అందరి మంచినీ కాంక్షించేలాగ జీవించాలి అని భావించినట్లు కనిపిస్తుంది. అరవిందుణ్ణి ఎంతగానో గౌరవించి, పాండిచేరి వచ్చి చూసిన విశ్వకవి రవీంద్రుడి తత్త్వం కూడా సుమారుగా ఇటు వంటిదే. గీతాంజలిలోని గీతాల్లో ఈ తత్త్వం వినిపిస్తుంది. రచనల్లో కనిపిస్తుంది. అంతటి ధ్యానసాధన, యోగసాధనా చేసిన మహోన్నత వ్యక్తికి కలిగిన అనుభవాలు, అతడు చూసిన దృశ్యాలు, స్పందనలు మనకి అర్థంకాలేదని తోసిపారేయలేము. అది పర్వత శిఖరాలు ఎక్కే ఆరోహకులలోని స్థాయీభేదం కావచ్చు. "ఆ ఎత్తుకి మనమూ ఎదగాలి కదా! నాదో చిన్ననాటి అనుభవం చెప్పనా?" అని చేతిగడియారం వైపుచూశాడు. "చెప్పండి. మనతో బోటులో వచ్చినవాళ్లు నీటి నురుగులో కాళ్లు తడిపి ఇంకా ఆడుకొంటున్నారు. కొంజెం టైముంది" వరదరాజు బరోసా ఇచ్చాడు.

"ఎదురింటి స్నేహితుడితో సినీమాకు వెళ్లివచ్చాను. వాడు నాకన్నా మూడేళ్ళు పెద్ద. మరునాడు అదే సినీమాలోని పాట ఒకటి ఏదో పెండ్లి ఊరేగింపులో బ్యాండ్‌మేళం వాయిస్తూవుంటే గుర్తించి నేను ఆ పాట పాడుతున్నాను. నా స్నేహితుడు ఆశ్చర్యంగా నావేపు చూసి, టరటరమనే ఆ శబ్దాల్లో మాటలుండవు కదా నీకెలా తెలిసింది అదేపాట అని అడిగాడు. నాకూ వాడు ఆశ్చర్యం కలిగించాడు. ఆ సందేహం తీర్చే శక్తి నాలో లేకపోయినా మా అమ్మతో నా అనుభవం చెప్పి కారణం అడిగాను. పాపం! వాడి ఇంట్లో తరతరాలుగా వినికిడిగానైనా, సంగీతజ్ఞానం లేదు కాబోలు - అన్నది. అవగాహనలో స్థాయీభేదం ఉంటుంది.

"సామీ మీరన్నది సత్తెమే. నాకు కాకరకాయ కూర చేసి పెట్టినా పులుసు చేసినా రొంబ ఇష్టం. నేను తింటుంటే నా మనుమడు నన్నొక అడవి మనిషిని చూసినట్టుంటాడు. వాడికి కాకరకాయ పేరు చెప్తితే కళ్లుమూసి చేదుచేదు - అంటుడు..."

"సత్యస్వరూపం కంటికి మాత్రమే కనపడే వస్తువు కాదు. దాన్ని సాధనతో అనుభవించాలి అంటాడు దిలీప్‌కుమార్ రాయ్‌తో మాట్లాడుతున్న అరవిందుడు. అంతేకాదు. సావిత్రికావ్యం మీద వచ్చిన విమర్శకు సమాధానం చెప్తూ ఏమిటన్నాడో తెలుసునా? 'నేను సాధారణ పాఠకుడి కోసం రాయదలచుకొంటే ఈ కావ్యం రాసేవాడినేకాదు. అందులో నేను అనుభవించినదీ, నా కంటిముందు స్పష్టంగా

## నినాదం

### వి. సుబ్బారావు

నిద్ర సాధ్యం కాదు
సుఖ నిద్ర సాధ్యం కాదు
దేశం కోసం
ప్రజల కోసం
అభ్యుదయం కోసం
ఆలోచించే వాడికి
శ్రమించే వాడికి
నిద్ర
సుఖ నిద్ర సాధ్యంకాదు
లక్ష్యం ముందున్న వాడికి
అంతరంగం తొలుస్తున్న వాడికి -
బాపూజీలా
నేతాజీలా
ఆశయం కోసం శ్రమించే వాడికి -
భగత్ సింగ్‌లా
అల్లూరి లా
ప్రాణం తృణప్రాయం అయిన వాడికి -
నెహ్రూజీ లా
ఇందిరమ్మ లా
అభివృద్ధే ధ్యేయం అనుకునే వాడికి -
నిద్ర సాధ్యం కాదు
సుఖనిద్ర సాధ్యం కాదు
ప్రజా క్షేమం
దేశభక్తి
జీర్ణించుకున్నవాడికి

న్న దృశ్యమూ అక్షరబద్ధం నాకోసం, నన్ను ర్థంచేసుకోగల కొద్దిమంది కోసం చేశాను. తరులకు అవి మెటాఫిస్కల్ స్పెక్యులేషన్స్‌గా ోచవచ్చు. మీకు అర్థమైనాసరే, కాకున్నాసరే, పార్థం చేసుకొన్నాసరే...' అన్నాడు."

వరదరాజు మధ్యలో లగచేసుకొన్నాడు. "సామీ! అరవిందుడికి ఉ నిషత్తులు నిండా ఇష్టము కదా!"

"అల్లిపూర్ జైలులోంచి విడుదల యినాక ఇచ్చిన చారిత్రక- ఉత్తర్‌పారా ఉ న్యాసం చదివితే వేదాలు ఉపనిషత్తులలోని ార్వజనీనత, అతణ్ణి ఎంతగా ప్రభావితం చేశాయో ర్థమైపోతుంది, కఠోపనిషత్తుని అనువదించాలన్న ్ఫురణ కలిగిందంటేనే అది అతడిని బాగా భావితం చేసిందనేకదా అర్థం. అరణికట్టెలో ాగిన అగ్నిని దర్శించి ప్రసన్నం చేసుకోడానికి ాపిడిచెయ్యక తప్పనట్లే కఠోర యోగసాధన త్మసందర్శనానికి అవసరమంటుంది ఠోపనిషత్తు. పాండిచేరి వచ్చి యోగసాధనతోనే ుషిత్వం సాధించాడు మరి... నిరాడంబరంగానే ీవించాడు. కేవలం యంత్రాల మీదనే ారపడిపోయిన పాశ్చాత్య నాగరికత ఈనాటి యంకర కాలుష్య సమస్యకు కారణం ాదనగలమా..."

మోటర్‌బోటు వాడు ఈలవేసీ ియ్యగానే ఇద్దరూ చెప్పులు తొడుక్కొని పోయి ోటులో కూర్చున్నారు. వరదరాజు ోదండరామయ్యను అతిథిగృహంలో దింపి, "రేపు నందా కలుస్తం. సెమినార్ ముగిసిన తర్వాత ాయంత్రం సాంస్కృతిక కార్యక్రమం, ఆ తరువాత న అందరూ కూడా విందు ఉ దంట." అని గుర్తుచేసి ెళ్లిపోయాడు.

జిప్‌మెర్ ఆవరణలోని మ్యూనిటీహాల్ - ఆడిటోరియమ్ కళకళలాడిపోతోంది. పిల్లలు, పెద్దలు మతమ ఆసనాల్లో కూర్చొని ఉ ్కంఠతో ఎదురుచూస్తున్నారు. రవిందా శ్రమవాసులు తయారుచేసి కాణాలలో అమ్మే ఊదువత్తుల వాసన గుబాళిస్తోంది. వేదిక ద్యుద్దీపాలతోను పూల లంకరణతోనూ శోభిస్తోంది. ేదికకు కుడివేపున వయోలిను, మృదంగాది వాద్యాలు శ్రుతిచేస్తూ వాద్య కళాకారులు సిద్ధంగా ఉన్నారు.

తెల్లని మేనిఛాయ, ముఖంలో వెలిగే వర్చస్సు, ఫాలభాగాన ఎర్రని కుంకుమ బొట్టుతో ఆరడుగుల ఎత్తున ఉన్న మహిళ కుడిచేతిలో మైకు పట్టుకొని గంభీర స్వరంతో ప్రణవనాదం చేస్తూ ప్రేక్షకులనందరినీ జాగృతం చేశారు. ఆమె వయసు సుమారుగా అరవైదాటి ఉండవచ్చు.

**అసతోమా సద్గమయ**

**తమసోమా జ్యోతిర్గమయ**

**మృత్యోర్మా అమృతంగమయ** - అన్న శుక్ల యజుర్వేద సంహిత పఠించి అందరికీ స్వాగతాభి వందనం చేశారు.

వినాయకస్తుతితో భరతనాట్యాంశం పూర్తి అవగానే సభలో కరతాళధ్వనులు చేశారు. కళాశాలలో తరగతులకు వెళ్లి విశ్రాంతైనా తీసుకోకుండా మిమ్ము అలరించాలని వచ్చిన, మీ చిన్నారులకు మీరు ఇచ్చే ప్రోత్సాహం ఇంత బలహీనంగా వినిపిస్తే ఎలా? అని ప్రేక్షకుల్ని చిరునవ్వుతో మందలించగానే అందరూ బలంగా చప్పట్లు తట్టి స్పందించారు. తరువాత చూపిన శివపార్వతుల నాట్యాంశం, రాధాకృష్ణుల ప్రణయం, బాలకృష్ణుని చిలిపితనపు చేష్టలు ప్రదర్శించాక యోగాభ్యాసం చేస్తున్న యువకులు, యువతులు యోగాసనాలను ప్రదర్శించి రక్తికట్టించారు. అన్నిటికీ మైకుపట్టుకొని వ్యాఖ్యాతగా శ్రవణపేయమైన పలుకులతో కార్యక్రమాన్ని కనులవిందుగా ఆమె సమర్పించారు. ప్రేక్షకులలో కొందరు విదేశీ వనితలు, బాలబాలికలు తొలివరుసలో క్రిందనే కూర్చున్నారు. కళాకారులను ప్రత్యేకశ్రద్ధతో ప్రోత్సహిస్తూనే ఉన్నారు.

సక్రమంగా కార్యక్రమాన్ని నడిపి, వ్యాఖ్యాతగా వేదికమీద ఒక వారగా నిలుచున్న మహిళ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులనూ, సంగీతకారుల్ని ప్రేక్షకులకు పేరుపేరునా పరిచయంచేసి, ముఖ్యఅతిథి చేతి మీదుగా జ్ఞాపికలు ఇప్పించి, సర్వేజనాస్సుఖినోభవన్తు, అని శుభాకాంక్షలు తెలిపి, విందు భోజనం చెయ్యకుండా ఇళ్లకు వెళ్లిపోయి నేరస్తులు కాకూడదని హాస్య స్ఫోరకంగా అందరినీ విందుకి పిలిచారు. ముందువరుసలో ఉన్న విదేశీ బాలబాలికలను చూపుతూ కోదండరామయ్య - ఏఏ దేశస్థులు? అని అడిగాడు. యోగవిద్య, సంగీత నాట్య విద్యలు నేర్పే స్థానిక కళాశాల విద్యార్థులనీ, వారంతా వివిధ దేశాలవారనీ, ఎక్కువగా ఫ్రాన్స్ దేశస్థులనీ వరదరాజు చెప్పగా తలఊచిన కోదండం మరి అంతచక్కగా ఈ కార్యక్రమం నడిపించిన ఆమె ఎవరు? అని నెమ్మదిగా అడిగాడు.

"ఆమెదా పరాసు అంబాళ్. మనదేశపు వేదాంతిని పెండ్లి చేసుకున్నది. వేదాలు, ఉ పనిషత్తులు, పురాణాలు నిండా చదివి పరిశోధన చేసినది..."

ఈ మాటలు చెవిని సోకగానే కోదండరామయ్య పూర్తిగా ఆశ్చర్యంలో మునిగిపోయాడు. ఒత్తుగావున్న ఆమె తలనీలాల నలుపులో సన్నని రాగి మెరుపుకు కారణం కొంతగా అర్థమైనట్లనిపించింది. వరదరాజు తన ధోరణిలో ఇంకా చెప్పుకుపోతూనే ఉన్నాడు.

"నేను చెప్తినే యోగా ఆర్ట్స్ కాలేజీ... అదుకు ఈమెదా ప్రిన్సిపాల్. మృదంగం వాయించినాడే... ఆ పయ్యన్ ఈమె కుమారుడే. ఇంగె జిప్‌మెర్ తిలె డాక్టరు. కర్ణాటక సంగీతం పాడిన పొన్ను ఆ డాక్టరు భార్య. గాత్రం రొంబ నల్ల ఇరుక్క్, తమిళపొన్ను. తెల్లంగ స్టేజిమీద ఆడి బాలకృష్ణుడి డాన్స్ చేసినదికూడ ఈమె మనమరాలు. స్టేజి ముందు కూనున్నదంత ఈమె కాలేజీ స్టూడెంట్సు. యోగశాస్త్రం గురించి ఈమె ప్రసంగంజేస్తున్నా... వినవలె.



ఎక్స్‌రే నెలనెలా వెన్నెల కార్యక్రమానికి హాజరై కవితాగానం చేసిన కవిమిత్రులు విజయవాడ.

మేమంతా ఈమెను కలైమామిని యోగాచారిణి అని నిండా గౌరవిస్తుము..." అలా ఏవో చెప్తున్నాడు.

ఒక్కొక్కమాట చెవిని వడగానే కోదండరామయ్య ఆశ్చర్యంతో చలించిపోయాడు. సన్నని మెరుపు అంచుల చందనపు రంగుచీరలో మూర్తీభవించిన భారతీయతలా వేదికమీద కనపడింది. నెపోలియన్, డూప్లే, బుస్సీ అని వృత్తిరీత్యా గతంలో చరిత్రపాఠాలు చెప్పిన కోదండానికి - ఈ ఆకర్షణ ఎలా సాధ్యం? అన్న ప్రశ్న ఉదయించింది.

ఏనాడో చదివిన వివేకానందుడి భాషణలోని కొన్ని వాక్యాలు లీలగా మెదడులో మెరిశాయి.

దండయాత్రల కారణంగా దేశాల సరిహద్దులు ఏవిధంగానైనా మారిపోవుగాక. నిశ్శబ్దంగా, నిదానంగా, ఎవరి దృష్టినీ ఆకర్షించకుండా వేకువనే పూలను నిద్రలేపి నేలరాలే మంచు బిందువులాగ భారతీయ చింతన తన పాత్రను నిర్వహించి ప్రభావితం చేస్తూనే ఉంటుంది - అనుకున్నాడు.

పదండి విందుకి పోదాం-అని వెన్నుతట్టి వరదరాజు పిలిచేదాకా బాహ్యస్మృతి లేదు.

## మనీషా సాహితీ అవార్డ్ 2010

మనీష' సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ ప్రతి సంవత్సరం ఒక ఉత్తమ వచన కవితా సంపుటికి 'మనీషా సాహితీ అవార్డ్' అందజేస్తుంది. ఎంపికయిన కవితా సంపుటికి రూ॥3,000 లు నగదు పురస్కారంతో అవార్డ్ అందజేయబడుతుంది. ఈ సంవత్సరం అందజేయబోయే 'మనీషా సాహితీ అవార్డ్' కై స్వీయ వచన కవితా సంపుటిలను ఆహ్వానిస్తున్నారు. 2009 -2010 సం॥ల మధ్య ప్రచురితమైన, సామాజిక అంశాల్ని వస్తువుగా తీసుకున్న వచన కవితా సంపుటులను మాత్రమే 3 ప్రతులను సెప్టెంబరు నెల 30వ తేదీలోగా 'చింతా లక్ష్మీసుజాతారాజ్, అధ్యక్షులు, మనీష సాహిత్య సంస్థ, సెయింట్ మెరీస్ ఒకేషనల్ జూనియర్ కాలేజి, 1-63, యంఆర్ఓ ఆఫీసు దగ్గర, మైలవరం(పోస్టు), కృష్ణాజిల్లా 521230' చిరునామాకు పంపించవలెను. వివరాలకు చింతా లక్ష్మీసుజాతారాజ్, వ్యవస్థాపక అధ్యక్షులు సెల్ నెం **9848297340** కు ఫోన్ చేయగలరు.

# ఆసుపత్రుల అనారోగ్యానికి చికిత్స చేయాలి

## వల్లభాపురం జనార్ధన

బాధ్యతలను నిర్వహిస్తూ
హక్కుల సందను అనుభవిస్తూ
ఘనకార్యాలను సాధించి
చరిత్ర సృష్టించాలనే తపనతో
కార్యసాధనకు నడుముకట్టే మనిషి
సాదాసీదాగా సంతోషంగా
సంసారం చేయాలనుకునే మనిషీ
రోగాల సంకెళ్ళు బిగుసుకోగానే
నరాల్లో భయోత్పాతం
ప్రవహించి నీరుగారిపోయి
ఆశలపంటలు పండించుకోవాలంటే
అనారోగ్యంపై పైచేయి సాధించి
బతికి తీరాలనుకొని
ఆసుపత్రుల ఆలంబనతో
రోగ నరకాసుర సంహారం జరిగిపోతుందని
అనారోగ్యపు కొండచిలువను చంపేవి
రోగాన్ని దిక్కుమాలిన చావు చచ్చేలా చేసేవి
పూలలోపెట్టి ఆరోగ్యభద్రతను అందించేవి
ఆసుపత్రులే అని నమ్మి
ఆరోగ్య దేవాలయాలనుకొని
అందులో అడుగు పెడతాడు
ప్రాణాలు కాల్చే కొలిమిలా ఉన్న
ఆసువత్రులను చూసి గుండెలు బాదుకొంటాడు
ఆసుపత్రులు కావలి
పండ్లూడగొట్టి చక్రవడ్డీ కక్కించే మార్వాడీ సేట్లు
వైద్యంకోసం వచ్చినవాడి ఆస్తులకు
తిరుపతి గుండ్లు గీసే మాయాబజార్లు.
ప్రజలను మరచిపోయిన ప్రభుత్వాసుపత్రులు
ప్రైవేటు-కార్పొరేటు ఆసుపత్రులూ జలగలే.
సేవాభావానికి కొత్త నిర్వచనం నేర్పుతున్నాయి.
పన్నుకు బదులు కన్ను పీకడం
కడుపులో కత్తెర్లుపెట్టి కుట్టేయడం
కిడ్నీలను కిడ్నాపు చేయడం
పసిపిల్లలను తారుమారు చేయడం
ఆడరోగులతో ఆడుకోవడం
శవాల బంధువులను
నిలువుదోపిడీ చేయటం
రోగనిర్ధారణలోనే
ఉన్న డబ్బు ఊడ్చుకుపోయేలా చేయడం
సరికొత్త రోగాలకు
ప్రాణాలు పోయడం లాంటి
పరిశోధనా వైద్యంలో రాటుదేలి
పి.హెచ్.డి. పట్టాలు పుచ్చుకొంటున్నాయి.
వైద్యనారాయణుడు
రోజుపెచ్చు వసూలు చేసే దాదాగా మారాడు
ఆసుపత్రి వైతరణిగా మారింది.
నయా ధన్వంతరి రాజ్యాంగం
ధనార్జున దండోరాగా
విలయసూత్ర వ్యాఖ్యాతయింది.
ఆరోగ్య దేవాలయంగా
విజ్ఞాన పాఠశాలగా
ఉండాల్సిన ఆసుపత్రులు
బలివేదికలైనాయి.
సేవ అనే పంట మొక్కలను పీకిపారేసి
రసాయన యెరువులతో
స్వార్ధమనే కలుపు మొక్కల పంట పండిస్తూ
సమాజ ఆరోగ్య సస్యాన్ని
మిడతల దండుకు భోజనంగా అందిస్తున్నాయి.
ఆసుపత్రులకు పట్టిన అనారోగ్యానికి
మానసిక వైకల్య రోగానికి
సైకోథెరఫీతో పాటు వైద్యం చేయించాలి.
ధనం ఒత్తిడి - అధికార జులుం
రాజకీయ పంజా - సొంతలాభం
లంచగొండితనం - బాధ్యతా రాహిత్యం
జవాబుదారీతనాన్ని సమాధి చేయడమనే
మత్తుమందుల వాడకాన్నీ - ఉత్పత్తినీ
మళ్ళీ మళ్ళీ పుట్టకుండా చంపేసి
మదర్ థెరిసా మానవీయత
టానిక్కును తాగించాలి.
అప్పుడే ఆసుపత్రులు
అచ్చమైన ఆరోగ్య నిలయాలుగా
ప్రజల ఆసుపత్రులుగా
ఆరోగ్యభద్రతకు పునాదులుగా ఉంటాయి.